


TG/TEL/25/A3731

# నిజం
**దృష్టి తెలుగు న్యూస్**



WANTED
**రిపోర్టర్లు కావలెను**
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354



హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-251 | పేజీలు:-4 | బుధవారం 26-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## చైనా అధ్యక్షుడి పర్యటనకు రంగం సిద్ధం? కీలక భేటీలో దోవల్

- బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌కు రానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పర్యటనకు అవకాశం
- ఏడేళ్ల తర్వాత భారత్‌లో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్
- సరిహద్దు అంశాలపై చర్చల కోసం బీజింగ్‌లో అజిత్ దోవల్
- చైనా విదేశాంగ మంత్రితోనూ భేటీ కానున్న జాతీయ భద్రతా సలహాదారు



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న బ్రిక్స్ (దీ=×జూ) సదస్సులో పాల్గొనేందుకు ఆయన సెప్టెంబరు 12, 13 తేదీల్లో ఇక్కడికి రానున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే, దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

- శక్తిమంతంగా, గౌరవంగా ఉన్నప్పుడే ముగించడం మేలని వ్యాఖ్య
- అమెరికాను ప్రపంచమంతా ద్వేషిస్తోందన్న పెజెష్కియాన్
- కొనసాగుతున్న ప్రతిష్టంభన.. మధ్యవర్తిత్వం చేస్తున్న ఒమన్



అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ - మిగతా 2 లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ విదేశీ విద్య అందిస్తారంట!



- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?



- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ - మిగతా 2 లో

# సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!
- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన




తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు.

# బెంగళూరులో విజృంభిస్తున్న హెచ్1ఎన్1.. ఢిల్లీ కంటే తీవ్రమా?

- ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో పెరుగుతున్న హెచ్1ఎన్1 కేసులు
- బెంగళూరు వాతావరణం వల్లే వ్యాధి వ్యాప్తి ఎక్కువ కాలం
- ఇది కొత్త రకం వైరస్ కాదని స్పష్టం చేసిన ఐసీఎంఆర్
- యాంటీబయాటిక్స్ సొంతంగా వాడొద్దని వైద్యుల హెచ్చరిక
- వ్యాక్సినేషన్‌తో వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచన




దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరులలో హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ) కేసులు పెరుగుతున్నప్పటికీ, బెంగళూరులో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉందని చెప్పలేమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల - మిగతా 2 లో

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

ఇకపై అంతా డిజిటల్!



- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పులు అమలు

విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. - మిగతా 2 లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్



- భుజానికి ఆయుర్వేద వైద్యం చేయించుకోనున్న పవన్
- త్రిసూర్ సమీపంలోని ఆసుపత్రిలో ప్రత్యేక థెరపీ
- ఇటీవలే భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న జనసేనాని
- కొచ్చి విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి పయనం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేరళ చేరుకున్నారు. - మిగతా 2 లో

# ఏపీలో కీలక రహదారికి కేంద్రం నిధులు మంజూరు

- గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- ఎన్డీఏ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో జాతీయ రహదారికి రూ. 840 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- పోలవరం, గోదావరి ఘాట్లకు మెరుగుపడనున్న కనెక్టివిటీ
- రైతులు, భక్తులకు లబ్ధి చేకూరుస్తుందని హర్షం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కీలకమైన జాతీయ రహదారి

## నారా లోకేశ్ విద్యార్థుల్లో విద్యార్థిగా టీచర్లలో టీచర్ గా..!



- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం

విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ - మిగతా 2 లో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
బుధవారం 26-08-2026

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**పెంచిన పని భారాన్ని తగ్గించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు**



కరీంనగర్ **ఆగస్టు 25 నిజం న్యూస్:** కరీంనగర్ కేంద్రంలో ఈరోజు టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఆర్టీసీ దీక్షలకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు సంఘీభావం తెలియజేశారు. వారు మాట్లాడుతూ జూన్ 20న జరిగిన చర్చల్లో పనిబారాల తగ్గింపు పై కార్పొరేట్ స్థాయిలో చేర్చడం వల్ల ఫలితం తక్కువగా ఉంటుందని సర్వీసుల అమలు జరుగుతున్న డిపో మరియు రీజియన్ స్థాయిలో కార్మిక సంఘాలు మరియు యజమాన్యం చర్చలు జరపాలని ఎస్ డబ్ల్యూ యు నాయకత్వం ప్రతిపాదించగా ఇరుపక్షాల అంగీకరించాయి కానీ అంగీకరించిన దానిని భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. డిపోలో డ్యూటీలు ఏకపక్షంగా అమలుకు ప్రయత్నిస్తున్నారు. 2026 కార్మిక దినోత్సవం మేడే నాడు డిపో మేనేజరు దగ్గర నుండి పైన ఉండే మేనేజరు డైరెక్టర్ వారి వరకు యూనియన్లతో ఏ విధంగా వ్యవహరించాలని అనేది స్వయంగా ముఖ్యమంత్రి నిర్ధారించిన ఫలితం లేదు అందుకు వెంటనే ఏకపక్షంగా మారుస్తున్నారు. కార్మిక సంఘాలతో అంగీకరించి తక్షణమే డిపో రీజియన్ స్థాయిలో కార్మిక సంఘాలతో చర్చించాలని పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి



కరీంనగర్ **ఆగస్టు 25 నిజం న్యూస్:** ఓబిసి రిజర్వేషన్ పితామహుడు స్వర్గీయ బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖ సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్, న్యాయవాదులు నరసయ్య బీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త ఏం శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ బీపీ మండల్ కృషివలనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రకటించారని తద్వారా నేటి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం,సామాజిక న్యాయం పరిరక్షణ కొరకు బీపీ మండల్ మార్గంలో ఉద్యమించాలని సామాజికవేత శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ నరసయ్య మాట్లాడుతూ బీసీ మండల్ ఉద్యమం ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు.

## అఖిల భారత విద్యార్థి పరిషత్ ఇందూర్ జిల్లా ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ నగర నూతన కమిటీ



**ఆగస్టు 25 నిజం న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ క్షత్రియ కళాశాలలో ఆర్మూర్ నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ప్రారంభించబడి విద్యార్థుల మరియు విద్యారంగ సమస్యల పైన అలాగే సమాజం పట్ల అనేకమైన కార్యక్రమాలు చేస్తుందని ఏబీవీపీ 1999 కార్గిల్ సమయంలో విరాజవానులకు రక్తం అవసరమైన సమయంలో ఏబీవీపీ కార్యకర్తలు రక్తం ఇచ్చారు అని తెలియజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఏబీవీపీ కార్యకర్త సామా జగన్మోహన్ జాతీయ జెండా కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే నూతన కమిటీ తెలియజేస్తూ నగర అధ్యక్షుడిగా వెంకటరమణ చారి సార్ ని అలాగే నగర కార్యదర్శిగా సౌరబ్ ఠాకూర్ ఎన్నుకోవడం జరుగుతుంది సుమారుగా 30 ఏబీవీపీ కార్యకర్తలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ ఖేల్ కన్వీనర్ సాయికుమార్, ఆర్మూర్ నగర వైస్ ప్రెసిడెంట్ స్నేహితు, సిద్ధార్థ్, గంగ ప్రసాద్, ఇతర విద్యార్థి కార్యకర్తలందరూ కూడా పాల్గొనడం జరిగింది

## ఈరోజు మంగళవారం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని భూగులోని దేవాలయ సమీపంలో జిల్లా అడివి శాఖ



**ఆగస్టు 25 నిజం న్యూస్:** ఆధ్వర్యంలో మన అడివి పచ్చదనం వనమాహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అదేవిధంగా అదనపు కలెక్టరు విజయలక్ష్మి చీఫ్ కన్వీజర్ డీఎఫ్ఓ డిపిఓ ఎఫ్ఆర్ఓ ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కృష్ణన్న కోటంచ ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు భుగులోని వెంకటేశ్వర స్వామి చైర్మన్ గంగుల రమణారెడ్డి మండల అధ్యక్షుడు పున్నం రవి తిరుమలగిరి అధ్యక్షుడు నిమ్మల విజేందర్ ఉపసర్పంచి ఆకుతోడు తిరుపతి ఇందిరమ్మ కమిటీ మెంబర్ మంతపూర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్





రేగొండ మండలం, **ఆగస్టు 25 నిజం న్యూస్:** ఈరోజు మంగళవారం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని బుగులోని దేవాలయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో "మన అడవి -- మన భవిష్యత్తు, పచ్చదనం పెంచడం -- ప్రాణాలను కాపాడుదాం" అనే నినాదంతో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని,మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి గారు,జిల్లా అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వానాకాలం పంటల వివరాలను నమోదు చేయాలి.

**మండల వ్యవసాయ అధికారి ఏ అనురాధ**





హసన్ పర్తి, హనుమ కొండ (ప్రతినిధి) **ఆగస్టు 25 నిజం న్యూస్:** హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం వానాకాలం పంటల సాగు వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ బుకింగ్ (డి సి బి) ప్రక్రియ హసన్‌పర్తి మండలంలో కొనసాగుతోందనీమండల వ్యవసాయ అధికారి ఏ అనురాధ తెలిపారు. రైతు పేరు, పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అలాగే పంట వివరాల నమోదు సక్రమంగా జరిగేలా వాలంటీర్లకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నట్లు ఆమెతెలిపారు. డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రక్రియను మంగళవారం నాగారం, ముచ్చర్ల గ్రామాల్లో పరిశీలించటం జరిగిందని రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంట వివరాలను వాలంటీర్లకు అందించి, డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో సరైన వివరాలు నమోదయ్యేలా సహకరించాలని కోరారు. నమోదులో ఏవైనా పొరపాట్లు గమనించినట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖసిబ్బందికితెలియజేయాలని సూచించారు.డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదయ్యే వివరాలు పంటల ప్రణాళిక, ప్రభుత్వవ్యవసాయకార్యక్రమాలు, రైతులకు అందించే సేవలు,పంటల సంబంధిత విధానాల రూపకల్పనకు ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి ఏ. అనురాధ తెలిపారు.

# కొత్తపల్లి గోరి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ -- మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...



భూపాలపల్లి, **ఆగస్టు 25 నిజం న్యూస్:** ఈరోజు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లి గోరి మండలంలో సుల్తాన్‌పూర్, కొత్తపల్లి గోరి, చిన్నకోడపాక గ్రామాల రైతు వేదికలలో నిర్వహించిన కార్యక్రమాల్లో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు.అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్, గోరుకొత్తపల్లి, చిన్న కోడెపాక, చెన్నాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాలకు సంబంధించిన వివో (ఊా) భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ క్లీనర్ అదృశ్యం

**విచారణ జరుపుతున్న హసన్‌పర్తి పోలీసులుహసన్‌పర్తి,**



హసన్ పర్తి, హనుమ కొండ (ప్రతినిధి) **ఆగస్టు 25 నిజం న్యూస్:** హన్మకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం ఆ గ్రామానికి చెందిన కొమ్ముకూరి రమేష్ (42 సంవత్సరాలు) అనే వ్యక్తి లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతను టాటా ఎల్పి లారీ (నెంబర్: ఎ పి 16 టి ఇ6499) పై క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో, ఆగస్టు 22, 2026 శనివారం తెల్లవారుజామున సుమారు 2:00 గంటల సమయంలో, హసన్‌పర్తి పరిధిలోని ఎస్.ఆర్. కందిగట్ల – అనంతసాగర్ రోడ్డు మార్గంలో లారీ డ్రైవర్ వేము ఈశ్వరరావు (47 సం॥) తో కలిసి రమేష్ లారీ నిలిపి ఉంచారు. ఆ సమయంలో రమేష్ మలవిసర్జన కొరకు వెళుతున్నానని డ్రైవర్‌కు చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ అతను తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన డ్రైవర్, చుట్టుపక్కల వెతికినప్పటికీ రమేష్ ఆచూకీ లభించలేదు. అదే రోజు ఉదయం 11:00 గంటల వరకు ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో లారీ డ్రైవర్ ప్రకాశంజిల్లాకువెళ్ళిపోయాడు.ఆతర్వాత, రమేష్ ఎంతకూ ఇంటికి రాకపోవడంతో అతని కుమారుడు కొమ్ముకూరి రోషన్ కుమార్ బంధువుల ఇళ్ళల్లో తెలిసిన చోట్ల వెతికినప్పటికీ రమేష్ ఆచూకీ దొరకలేదు. దీంతో రోషన్ కుమార్ హసన్‌పర్తి పోలీసులను ఆశ్రయించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన వ్యక్తి గుర్తులు:పేరు: కొమ్ముకూరి రమేష్వయస్సు: 42 సంవత్సరాలుఎత్తు: సుమారు 5 అడుగుల 4 అంగుళాలు (5'4")రంగు: తెల్లగా ఉంటాడుదుస్తులు: అదృశ్యమయ్యే సమయంలో ఎరుపు,నలుపు రంగుల (రెడ్ ఆ బ్లాక్ ) గళ్ళ చొక్కా (చెక్స్ షర్ట్) ధరించి ఉన్నాడు.రోషన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ) కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే కింద పేర్కొన్న నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాల్సిందిగా పోలీసులు కోరారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:హసన్‌పర్తి పోలీస్ స్టేషన్: 8712685015హసన్‌పర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ): 8712685098బాధితుని కుటుంబ సభ్యులు: 6309284150, 7780265289

# ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






హసన్ పర్తి, హనుమ కొండ (ప్రతినిధి) **ఆగస్టు 25 నిజం న్యూస్:** మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట పరిధిలోఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం "ఎంబార్క్ 2కె26" పేరుతో హనుమకొండలోనిఎంటిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కాలేజ్‌లో నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూవిద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించినట్లు ఇన్స్పైర్ కళాశాల యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి,మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం, పర్వతగిరి సీఐ రాజగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్ణయించుకుని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. అలాగే ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన దిశలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా కాలేజ్ యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి కాలేజ్‌కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ పోటీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. వారి విజయాలను స్ఫూర్తిగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి,డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్ గారు, కోటిచింతల మమత కుమారి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మంచి ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జూనియర్లు, సీనియర్లు ఉత్సాహంగా పాల్గొనడంతో "ఎంబార్క్ 2కె26" వేడుకలు సందడిగా, ఆహ్లాదకరంగా సాగాయి. ఈ సందర్భంగా కాలేజ్ యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు వారికి మంచి విద్యా వాతావరణాన్ని అందిస్తూ, ఉన్నత విద్య, భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించడమే ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఘనంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని సన్మానించిన విద్యార్థులు

**డిగ్రీ కళాశాల విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చినందుకు**



వనపర్తి జిల్లా **ఆగస్టు 25 స్ఫూర్తి న్యూస్:** ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు బోర్ వేయించి త్రాగునీటి సమస్య ఇచ్చినందుకు విద్యార్థులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి నీ ప్రత్యేక ఆహ్వానం చేసి ఆయనకు ప్రత్యేకంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో ఉన్న రహదారి సమస్య, గ్రీన్ బోర్డు, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, లైబ్రరీ, ల్యాబ్లను ఎంపీ డీకే అరుణమ్మ దృష్టికి తీసుకెళ్లి అతి తక్కువ సమయంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ మాట్లాడుతూ. రెండు లక్షల రూపాయల ఖర్చుతో డిగ్రీ విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చినందుకు విద్యార్థులతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె ఆనంద్, మండల సూరి, కౌన్సిలర్ భరత్, ఆంజనేయులు ముదిరాజ్, మా జి ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలకృష్ణ ,దండు రవి వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ రాష్ట్ర నాల్గవమహాసభలో రెండవసారి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన

**జి ఎం పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య**



తిరుమలగిరి **ఆగస్టు 25 నిజం న్యూస్:** గొర్ల మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది గొల్ల కురుమలఅందరికీ నగదు ఐదు లక్షలుబదిలీ చేయాలని ప్రతి మండల కేంద్రంలో జిల్లా కేంద్రంలో యాదవ భవనాలు నిర్మించాలని గొర్లను మేకలను మేపుకోవడానికి ప్రతి మండల కేంద్రంలో పది ఎకరాలు భూమిని కాపరులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం గత పది పదిహేను సంవత్సరాల నుండి గొర్ల కాపరుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా జి ఎం పి ఎస్ చెంగిచెర్ల లో జరిగిన రాష్ట్ర నాలుగో మహాసభల్లో నన్ను రెండు ఓసారి రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగినది 50 సంవత్సరాలు నిండిన యాదవులందరికి నెలకు 5000 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా ఇవ్వాలి ప్రమాద శాత్తు చనిపోయిన కాపరులందరికి ఎక్స్రియా 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి అన్ని గ్రామాలలో సొసైటీ ఎన్నికలు నిర్వహించాలి ఖాళీగా ఉన్న వెటనరీ పోస్టులన్నీ భర్తీ చేయాలి యాదవ విద్యార్థులు చదువుకోవటం కోసం ప్రతి జిల్లా లో కాలేజీలు నిర్మించాలని వీటితోపాటు కాపరులందరికీ గొర్లను మేకలను మేపుకోవడానికి బంజరాయి పోరంబోకు భూములు దేవాలయ భూములు చెరువు శిఖలు ప్రభుత్వం కాపర్లకు ఇవ్వాలని నాలుగవ మహాసభల్లో తీర్మానం చేయడం జరిగినది మా సమస్యలన్నిటిని ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే పరిష్కరించాలని జి.ఎం.పి.ఎస్ నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు కడెం లింగయ్య కోరారు.

## ఫీజు బకాయిలు బీజేపీ లడాయి -- రెండవ రోజు దీక్షకు సంఘీభావం



**ఆగస్టు 25 నిజం న్యూస్:** విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయంగా దక్కాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం కొనసాగుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ తీసుకొచ్చారని పదేపదే గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, నేడు అదే పథకం అమలులో నిర్లక్ష్యం జరుగుతున్నా మౌనం వహించడం దారుణమని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారి అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం దిగివచ్చే వరకు బీజేపీ శ్రేణులు ఐక్యంగా పోరాడుతాయని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

## వన మహోత్సవం లో మొక్కలు నాటిన సర్పంచ్ మాధవి నాగన్న



కురవి మహబూబాబాద్ జిల్లా **ఆగస్టు 25 నిజం న్యూస్:** అయ్యగారి పల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న ఆధ్వర్యంలో వన మహోత్సవం సందర్భంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో భీమ్లా నాయక్.టి ఏ మంగ్య ఉపసర్పంచ్ జిన్నా జ్యోతి,వార్డుసభ్యులు గజ్జి అనిల్ కుమార్ దేశ్ముఖ్, బుడిగే రమేష్, కార్యదర్శి పార్వతి, కారోబార్ వడ్లకొండ, ఫీల్డ్ అసిస్టెంట్ హైమ,అంగన్వాడీ టీచర్స్ సరిత, శ్రీదేవి, ఆశ వర్కర్స్, కళమ్మ, జ్యోతి, పాల్గొని మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పచ్చదనం పెంపొందితే గ్రామం పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగలు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుర్ర బిక్షపతి, యూత్ అధ్యక్షులు తాడబోయిన లింగ బాబు, కొమురవెల్లి, రవీందర్, మల్లయ్య, సైదులు, కృష్ణారెడ్డి, యాకన్న, వీరన్న,మరియు గ్రామ ప్రజలు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మనుషులను గుర్తుపట్టే జంతువుల గురించి మీకు తెలుసా..?

# మీరు నమ్మలేని ఆసక్తికరమైన విషయాలు మీకోసం..!







మనుషుల ముఖాలను గుర్తుపట్టే పవర్ మనకే కాదు.. ఇతర జీవులకూ ఉంటుంది. మనుషులు, కోతులు లాంటి ప్రాణులు ఈ స్కిల్ లో ఫేమస్ అనుకుంటే.. ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే కొన్ని నార్మల్ గా కనిపించే జంతువులు కూడా ఇదే టాలెంట్ ను కలిగి ఉంటాయి. ఇవి కేవలం రూపాన్ని గుర్తించడమే కాదు.. బిహేవియర్ ను కూడా గమనించి దానికి తగ్గట్టుగా రియాక్ట్ అవుతాయి. ఇంకో షాకింగ్ విషయం ఏంటంటే.. కొన్ని జీవులు ఈ ఇన్ఫర్మేషన్ ను ఇతరులతో కూడా షేర్ చేసుకుంటాయి.

గుర్రాలు అత్యంత తెలివైన జంతువులుగా పేరుపొందాయి. ఇవి గతంలో జరిగిన వాటిని గుర్తుంచుకుంటాయి. ఒకసారి చూసిన వ్యక్తిని మళ్లీ చూసినప్పుడు గుర్తుపట్టగలవు. ముఖాకృతులు, హావభావాల ఆధారంగా మనుషులపై ఒపీనియన్ ఏర్పరుచుకోవడంలో కూడా ఈ జంతువులు సత్తా చూపుతాయి.

వీటి గురించి చాలా మంది తక్కువ అంచనా వేస్తారు. కానీ మేకలు కూడా ఫోటోలను చూసి మనుషుల ముఖాలను గుర్తించగలవు. ముఖంలో ఉండే చేంజెస్‌ను గమనించి.. మంచి లేదా చెడు అనుభవాలను గుర్తుంచుకొని డిఫరెంట్ గా రియాక్ట్ అవుతాయి.

చేపలలో బ్రెయిన్ డెవలప్‌మెంట్ తక్కువగా ఉన్నప్పటికీ.. ట్రైనింగ్ తో ఇవి కూడా మనుషులను గుర్తుపట్టగలవు. కొన్ని ఎక్స్‌పెరిమెంట్స్ లో చేపలు ఒకే వ్యక్తిని మళ్ళీ చూసినప్పుడు గుర్తుపట్టినట్లు తెలిసింది. ఇది చేపల గుర్తింపు సామర్థ్యాన్ని క్లియర్ గా చూపిస్తుంది.

చిన్న జీవులుగా కనిపించే తేనెటీగలు సూపర్ యాక్టివ్ గా ఉంటాయి. వీటికి బ్రెయిన్ చిన్నదే అయినా.. రంగులు, ఆకారాలను గుర్తించే శక్తి ఎక్కువగా ఉంటుంది. కొన్ని స్టడీస్ ప్రకారం.. ఇవి వ్యక్తుల ముఖాల్లోని లక్షణాలను గుర్తించి వేరు చేసుకోవచ్చు.

కాకులు, కొంగలు లాంటి పక్షులు అత్యంత తెలివైన జీవులుగా గుర్తించబడ్డాయి. ఇవి కేవలం మనిషి ముఖాన్ని గుర్తించడమే కాదు.. అతని బిహేవియర్, ఎమోషనల్ రియాక్షన్స్ ను కూడా గుర్తిస్తాయి. వాటి దగ్గర జ్ఞాపకశక్తి బలంగా ఉండటంతో.. గత అనుభవాల్ని గుర్తుపెట్టుకుని అవసరమైతే ఆ ఇన్ఫర్మేషన్ ను తమ గ్రూప్ లో ఇతర పక్షులతో షేర్ చేసుకుంటాయి.

# పచ్చి బాదంపప్పు తింటే అనారోగ్యం మీ చెంతనే.. దూరం పెట్టాల్సిందే..







ప్రతి ఒక్కరూ బాదం పప్పును రకరకాలుగా తీసుకుంటారు. చాలా మంది పచ్చిగా తింటారు, కొందరు నానబెట్టి తినడానికి ఇష్టపడతారు. బాదంపప్పులో విటమిన్ ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్స్, డైటరీ ఫైబర్ ఉంటాయి. పచ్చి బాదంపప్పును సమతుల్య పరిమాణంలో తింటే ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని అధికంగా తీసుకోవడం 4 విధాలుగా హానికరం. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం..

పోషకాల శోషణలో ఇబ్బందులు.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తినడం వల్ల మన శరీరం కొన్ని రకాల పోషకాలు గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఆకుపచ్చ బాదంలో టానిన్ ఉంటుంది. ఇది మన జీవక్రియకు ఆటంకం కలిగిస్తుంది.

కాలేయానికి నష్టం.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తింటే జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. కాలేయంపైనా ప్రభావం పడుతుంది. ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి.

మైగ్రేన్ ఉన్నవారు తినొద్దు.. మైగ్రేన్‌తో బాధపడేవారు పచ్చి బాదం ఎక్కువగా తినకూడదు. ఒకవేళ ఎక్కువగా తింటే ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. దీని కారణంగా శరీరంలో అనేక రసాయన ప్రతిచర్యలు జరుగుతాయి. అందుకే పచ్చి బాదం పప్పును తినొద్దని వైద్యులు కూడా సూచిస్తారు.

కిడ్నీ సమస్యలు.. బాదం పప్పు అతిగా తింటే.. కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇందులో ఆక్సలేట్ ఉన్నందున కిడ్నీ సమస్యలతో బాధపడేవారు బాదం పప్పును తినకూడదని వైద్యులు సూచిస్తారు.

# తాటి కల్లు ఆరోగ్యానికి మంచిదేనా.? ఇది ఎంతవరకు నిజం..







తాటి కల్లు.. పల్లెటూర్లలో చాలా మంది తాగుతూ ఉంటారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని చెబుతూ ఉంటారు. మరి తాటి కల్లు తాగడం మంచిదేనా? తాగితే బాడీలో ఏం జరుగుతుందో చూద్దామా..

తాటి చెట్టు నుంచి కుండలోకి వచ్చిన ద్రావణాన్ని కల్లు అంటారు. ఈ నీరా చాలా టేస్టీగా ఉంటుంది. పలు రకాల ఆరోగ్య సమస్యల్ని కూడా తగ్గిస్తుంది. కల్లు తాటి చెట్టు నుంచి తీసిన 12 గంటల్లోనే తీసుకోవాలి. ఆ తర్వాత ఇది విషంగా మారుతుంది.

ఇలా సేకరించిన 100 ఎమ్ఎల్ కల్లులో 75 క్యాలరీలు ఉంటాయి. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్స్ కూడా సుక్రోజ్ రూపంలో ఉంటాయి. కాబట్టి దీన్ని షుగర్ ఉన్న వారు తీసుకుంటే.. చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరగవు.

పలువురు పోషకాహార నిపుణులు సైతం కల్లు తాగడం చాలా మంచిదని చెబుతున్నారు. ఈ నీరాను వెంటనే తీసుకుంటే మత్తు లేకుండా ఉంటుంది. సమయం గడిచే కొద్దీ ఆల్కహాల్ శాతం పెరుగుతుంది.

అయితే ఈ కల్లు పులవకుండా ఉండటానికి కొంతమంది ఇందులో క్యాల్షియం హైడ్రాక్సైడ్ అనే రసాయన్ని కలుపుతారు. దీంతో కల్లులో ఆల్కహాల్ శాతం మరింత పెరుగుతుంది. ఇలా రసాయనాలు కలిపిన కల్లు తాగడం వల్ల శరీరంపై చెడు ప్రభావం కలుగుతుంది.

ఇలా ఆల్కహాల్ శాతం పెరిగి, మత్తు ఇచ్చే కల్లును తాగడం వల్ల ఎన్నో రకాల దుష్ప్రభావాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని ఊపిరి తిత్తులు, కాలేయాన్ని, గుండెపై తీవ్ర ప్రభావం చూపించి.. పాడయ్యేందుకు తోడ్పడుతుంది.

## రోగాలను రూపుమాపే సహజ శక్తి..
## చింత చిగురులో దాగిన ఔషధ రహస్యాలు తెలిస్తే..



చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. చింత చిగురులో ఉండే ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి జీర్ణక్రియ సులభమవుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫినాల్స్ ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చింత చిగురును నీటిలో ఉడికించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. ఇందులో ఉన్న యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. మసాలా ఆహారాల వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది. పిల్లలకు కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే.. దీనితో చేసిన ఫుడ్ తినిపిస్తే ఫలితం ఉంటుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. థైరాయిడ్‌తో ఇబ్బంది పడేవారు చింత చిగురును ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. చింతచిగురు వాత వ్యాధులని, మూలరోగాన్ని, శరీరంలో ఏర్పడే గుల్మములను తగ్గిస్తుందని కూడా చెబుతున్నారు. పైత్యం, వికారం వంటివి కూడా తగ్గిస్తుందని అంటున్నారు. కొన్ని ప్రాంతాలతో ముదురు చింతాకుని ఎండబెట్టి చింతపండుకి బదులుగా వాడతారు. ఎండబెట్టిన ముదురు చింతాకును పొడిచేసి పుల్లకూరగా వండవచ్చు . ఒంగోలు ఏరియాలో దీనికి ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. అయితే కంటి సంబంధిత వ్యాధులు కలవారు దీన్ని అధికంగా తినకూడదని వైద్యులు చెబుతున్నారు. చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది

## రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..?
## 99 శాతం మందికి తెలియని రహస్యాలు తెలిస్తే..



ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కమ్మటి ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని దాదాపు అందరికీ తెలిసిందే. రోజూ ఒక ఖర్జూరం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ నానబెట్టిన ఖర్జూరం తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఖర్జూరంలో ఎన్నో పోషకాలు, విటమిన్స్ ఉంటాయి. ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే పోషకాలు.. రక్త పోటుని నియంత్రిస్తాయి. కాబట్టి బీపీ ఉన్నవాళ్లు ఇవి తినడం చాలా మంచిది. అంతేకాదు రక్తం తక్కువ ఉండటం వాళ్ళు రోజు ఒక ఖర్జూరం తినడం వల్ల.. శరీరానికి రక్తం బాగా పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే విటమిన్స్ ఎముకలకు బాగా బలాన్ని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే అధిక ఫైబర్ .. మలబద్ధకాన్ని పూర్తిగా దూరం చేస్తుంది. రోజూ ఖర్జూరం తినేవారికి గుండె రోగాలు వచ్చే ఛాన్స్ కూడా తక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలోని ఫైబర్, పొటాషియంతో పాటూ విటమిన్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఖర్జూరాలు మలబద్ధకాన్ని నివారించడంతో పాటూ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఖర్జూరాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో ఖర్జూరాలు సాయం చేస్తాయి. ఖర్జూరాలు తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## పిల్లల ఫుడ్స్ విషయంలో ఈ తప్పులు అస్సలు చేయకండి..! వైద్యులు ఏం చెబుతున్నారో తెలుసా..?



పిల్లల ఆరోగ్యానికి మేలు చేయాలంటే.. వాళ్ళు తినే ఆహారాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. నేడు కనిపించే ఆకర్షణీయమైన ఫుడ్స్ అన్నీ మంచివే అనుకుంటే పొరపాటే. కొన్ని నార్మల్ ఆహారాలు కూడా పిల్లల రోగనిరోధక శక్తిని దెబ్బతీయగలవు. అలాంటి హానికరమైన పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పిల్లల ఆరోగ్యం బలంగా ఉండాలంటే చిన్నతనం నుంచే మంచి అలవాట్లు నేర్పాలి. పోషకాలు లేని ఫుడ్ తినడం వల్ల గుండె సమస్యలు, షుగర్, అధిక బరువు లాంటి ప్రాబ్లమ్స్ రావచ్చు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాలు చిన్నారుల రోగనిరోధక శక్తిని బలహీనపరిచే ప్రమాదం ఉంది. అలాంటి ఆహారాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**ఫ్లేవర్డ్ యోగర్ట్**

పెరుగు సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే. కానీ రుచి కోసం తయారు చేసే ఫ్లేవర్డ్ యోగర్ట్ లలో అధికంగా చక్కెర కలరింగ్ పదార్థాలు ఉంటాయి.

**ప్రాసెస్ చేసిన మాంసాహారం**

పిల్లల బ్రేక్ ఫాస్ట్ లేదా స్నాక్స్ లో సాసేజ్‌లు, బేకన్, హాట్ డాగ్ లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో అధిక సోడియం, నైట్రేట్ లు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని కంట్రోల్ చేయకపోతే.. టీనేజ్ కు రాకముందే హై బీపీ, హై కొలెస్ట్రాల్ లాంటి సమస్యలు రావచ్చు.

**హై ప్రాసెస్డ్ స్నాక్స్**

ఇలాంటి తినుబండారాలను ఎక్కువగా ఉప్పు, కృత్రిమ రుచులు, అన్ హెల్తీ ఫ్యాట్స్ తో తయారు చేస్తారు. ఇవి తక్కువ వయసులోనే గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేయగలవు. పోషకాలు తక్కువగా ఉండటం వల్ల శరీరానికి సరైన శక్తి, రక్షణ అందవు.

**అధిక చక్కెర కలిగిన డ్రింక్స్**

సోడా, ఫ్రూట్ ఫ్లేవర్డ్ డ్రింక్స్ లాంటి వాటిలో ఎక్కువ చక్కెర ఉండటం వల్ల తాగగానే బ్లడ్ షుగర్ పెరుగుతుంది. వీటిని ఎక్కువ కాలం తీసుకుంటే అధిక బరువు, షుగర్ లాంటి సమస్యలు పెరుగుతాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను ఇవ్వకపోగా.. శరీర శక్తిని తగ్గించవచ్చు.

**ఫాస్ట్ ఫుడ్స్**

ఈ రకమైన ఆహారాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక కేలరీలు ఉంటాయి. పోషకాలు అస్సలు ఉండవు. ఎక్కువగా తీసుకుంటే బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆరోగ్యాన్ని చెడగొడుతుంది.. ఎక్కువగా ప్రాసెస్ చేసిన, చక్కెర రసాయనాలు కలిగిన ఆహారాలను తగ్గించడం ద్వారా.. వారికి బలమైన రోగనిరోధక వ్యవస్థను అందించవచ్చు.